# గర్భవతిగా ఉన్న సమయంలో ప్రమాదకర చిహ్నాలు

## పరిచయం

- ఎటువంటి ప్రమాదకరమైన సమస్యలు లేకుండానే చాలామంది మహిళలు గర్భిణి దశని దాటుతారు. గర్భవతిగా ఉన్న సమయంలో గుండెలో మంట, వీపు నొప్పి, రొమ్ముల్లో నొప్పి, వాపు మరియు అలసటలు సాధారణంగా ఉంటాయి.



- అయితే, గర్భిణిగా ఉన్న సమయంలో మరియు ప్రసవించే సమయంలో కొన్ని సమస్యలు కలగవచ్చు. ఇవి తల్లిని, బిడ్డని లేదా ఇరువురికి ప్రాణాంతకం కావచ్చు.
- ప్రసవించటానికి ముందు తరచుగా పరీక్షలు చేయించుకుంటే కొన్ని సమస్యలతో ఉన్న మహిళల్ని ఆరంభంలోనే గుర్తించవచ్చు.
- ఈ ప్రమాదకరమైన చిహ్నాల్ని తెలుసుకోవటం వల్ల ఒక గర్భిణి స్త్రీకి ఎప్పుడు వైద్య సహాయక సిబ్బంది నుంచి ప్రత్యేకమైన సహాయం అవసరమో అంగన్‌వాడి కార్యకర్త తెలుసుకోవటంలో సహాయపడుతుంది.
- సరైన సమయానికి చికిత్స తీసుకోకపోతే, మహిళ లేదా బిడ్డ లేదా ఇరువురు మరణించవచ్చు లేదా అంగవైకల్యానికి దారి తీయవచ్చు.
- ప్రమాదకరమైన చిహ్నాలు కలిగిన గర్భిణి స్త్రీని సలహా కోసం ఎఫ్.ఆర్.యు / ఆసుపత్రికి తరలించాలి.

## గర్భవతిగా ఉన్న సమయంలో ప్రమాదకరమైన అంశాలు

- పొట్టిగా ఉండే మహిళలు (145 సెంమీ కంటే లేదా 4 అడుగుల 10 అంగుళాల కంటే తక్కువ పొడవు ఉన్న వారు).
- 18 సంవత్సరాల కంటే తక్కువ లేదా 35 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండటం.
- గుండె జబ్బులు, మధుమేహం, టి.బి, మలేరియా, రక్తహీనత మరియు వేరే ఇతర వైద్య సమస్యల వంటి ఏదైనా చరిత్ర.
- మొదటి మూడు నెలల్లో బరువు 38 కేజీల కంటే తక్కువగా ఉండటం.
- గతంలో గర్భవతిగా ఉన్న సమయంలో కలిగిన సమస్యలు (చెడు ప్రసూతి చరిత్ర లేదా గతంలో సిజేరియన్ ఆపరేషన్ జరిగి ఉండటం).
- గర్భవతిగా ఉన్న సమయంలో మలేరియా కలగటం.
- పిండం కదలిక లేకపోవటం/మందకొడిగా ఉండటం.
- ప్రస్తుతం గర్భవతిగా ఉన్న సమయంలో ఈ కింది సమస్యలు వంటివి:
  - గర్భవతిగా ఉన్న ఏ సమయంలోనైనా రక్తస్రావం కలగటం.
  - అసాధారణంగా బిడ్డ కనిపించటం.
  - గర్భం వల్ల రక్తపోటు పెరగటం.
  - తీవ్రమైన రక్తహీనత.
  - కవలలు, గర్భసంచి పెద్దది కావటం.

## ప్రమాదకర చిహ్నాలు:

| | |
|---|---|
| **గర్భవతిగా ఉన్నప్పుడు లేదా ప్రసవించిన తర్వాత రక్తస్రావం:**<br>• గర్భవతిగా ఉన్న సమయంలో రక్తస్రావం కలగటం లేదా ప్రసవించే సమయంలో / తర్వాత ఎక్కువగా రక్తస్రావం కలగటం తల్లి మరియు / లేదా బిడ్డకి ప్రాణాంతకం కావచ్చు.<br>• మహిళని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. |  |
| **ఊపిరి ఆడకపోవటం లేకుండా లేక దానితో పాటు తీవ్రమైన రక్తహీనత:**<br>• తీవ్రమైన రక్తహీనత కలిగిన మహిళలకు కళ్లు, గోళ్లు మరియు అరచేతులు పాలిపోయి ఉంటాయి. వాళ్లకి ఊపిరి ఆడకపోవటం ఉంటుంది లేదా ఉండకపోవచ్చు.<br>• ఇది ప్రసవించే సమయంలో గుండె ఆగిపోవటం, ముందస్తుగా నొప్పులు కలగటం మరియు గర్భిణిగా ఉన్న సమయంలో అంటువ్యాధులు కలగటం వంటి ఇతర ఎన్నో సమస్యలకు దారితీయవచ్చు.<br>• తీవ్రమైన రక్తహీనత కలిగిన గర్భిణి స్త్రీ తప్పనిసరిగా ఆసుపత్రిలో ప్రసవించాలి. |  |
| **గర్భవతిగా ఉన్న సమయంలో  లేదా ప్రసవించిన నెల రోజుల లోపల తీవ్రమైన జ్వరం:**<br>• ఈ పరిస్థితిలో, ఆమెని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.<br>• తీవ్రమైన జ్వరం అనేది మహిళల్లో ఏదో ఒక ఇన్‌ఫెక్షన్‌ని సూచిస్తుంది. ఇది ఎదుగుతున్న శిశువుకి హానికరం.<br>• మహిళని రవాణా చేసే సమయంలో ఆమెకి ఒంటి నిండా దుప్పట్లు కప్పి వెచ్చగా ఉంచాలి.<br>• జ్వర తీవ్రతని తగ్గించటానికి తడి, కోల్డ్ స్పాంజింగ్‌లని ఉపయోగించవచ్చు. |  |
| **మూర్ఛలు, కంటిచూపు మసకబారటం, తలనొప్పి, ఆకస్మికంగా పాదాలు వాచటం:**<br>• ఈ పరిస్థితి మెదడుకి హాని కలిగించవచ్చు/తల్లి మరియు జన్మించని శిశువు మరణించవచ్చు.<br>• ఈ పరిస్థితిలో కూడా, సాధ్యమైనంత త్వరగా ఆమెని ఆసుపత్రికి తీసుకువెళ్లాలి. |  |
| **12 గంటల కంటే ఎక్కువగా ప్రసవ నొప్పులు:**<br>• మహిళని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.<br>• మహిళకి డాక్టర్ సమక్షంలో ప్రసవం జరగాలి. |  |
| **ప్రసవ నొప్పులు లేకుండా నీటి సంచి పగిలిపోవటం:**<br>• నీటి సంచి పగిలిపోతే మహిళకు మరియు శిశువుకి ఇన్‌ఫెక్షన్ కలిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.<br>• మహిళని వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి.<br>• మహిళకి డాక్టర్ సమక్షంలో ప్రసవం జరగాలి. |  |